ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని టిడిపి కడప నియోజక వర్గ మాజీ ఇంచార్జి వి. ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, దుర్గాప్రసాద్ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం 41వ డివిజన్ రవీంద్ర నగర్‌లో బాబు భరోసా భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి గడపకు కరపత్రాలు పంచుతూ చంద్రబాబు చేసిన అభివృద్ధి పై ప్రజలకు వివరించారు. రవీంద్ర నగర్ ప్రాంతం ప్రస్తుతం డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైకి మురుగు నీరు వచ్చి దోమలతో ప్రజలు అల్లాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్య క్షులు కొండా సుబ్బయ్య, నాయకులు ఓబుల్ రెడ్డి, జయరామిరెడ్డి, మేకల వెంకటేష్ యాదవ్, నవీకోట శ్రీనివా సులు, మామిళ్ళ శివ, రాజు యాదవ్, మురళి యాదవ్, వెంకటేష్, వీరభద్రయ్య, వెంకటరెడ్డి, రామ సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, గౌస్ బాషా, సలీం, చిప్పగిరి మీనాక్షి, నిర్మల, ఉమాదేవి, మల్లేశ్వరి, పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 12 నవంబర్, 2023 | 8 పేజీలు

టపాసుల విక్రయాలకు..

బిల్లులు లేవు!

- నిబంధనల అమలులో అధికార యంత్రాంగం విఫలం

విశాలాంధ్ర-నందలూరు :: అన్నమయ్యజిల్లా నందలూరు మండలంలో ఏనాడు లేనివిధంగా ఈ సంవత్సరం దీపావళి వేడుకలలో సుమారు 18 మంది పటాకుల విక్రయాల కోసం దరఖాస్తు చేసుకోగా 11 మందికి అధికారులు అనుమతులు యివ్వడం జరిగింది. ఈ పటాకుల విక్రయాలు మూడు రోజుల పాటు విక్రయించేందుకు సంబంధిత అధికారులు అనుమతులు యివ్వగా, పటాకుల విక్రయాలు చేసే అంగళ్ళు నిబంధనల ప్రకారం ప్రతి అంగడికి ఐదు మీటర్ల దూరము వుంచడం, నీళ్ళు బకెట్లు, ఇసుక బకెట్లు వుంచాలి. శుక్రవారం ఎటువంటి నిబంధనలు పాటించకుండా అంగళ్లను ఏర్పాటు చేయడంతో అధికారులు వాటిని మూడు మీటర్ల దూరంతో ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని చోట్ల మాత్రమే నీళ్ళ బకెట్లు ఏర్పాటు చేసి ఇసుక బకెట్లు ఏర్పాటు చేయక పోవడంతో ఏదేని సమస్య ఎదురైతే అత్యవసర సమయాలలో ఏవిధంగా చర్యలు చేపడతారని విక్రయదారులు మండిపడు తున్నారు. అదేవిధంగా పటాకులు విక్రయం జరిపిన తరువాత యజమానుదారులు ఎటువంటి బిల్లులను యివ్వడం లేదని, కేవలం నోటి లెక్కలతో విక్రయదారుల నుండి అధిక సొమ్మును వసూలు -2లో

ఆ ఇద్దరిలో.. అదృష్టం ఎవరికీ.!

టీడీపీ టికెట్ కోసం తెరమీదకు వస్తున్న ఆశావాహులు- అధిష్టానంతో మంతనాలు చేస్తున్న ఆ ఇద్దరు నాయకులు

ఒకవేళ రాజంపేట సీటు జనసేనకు కేటాయిస్తే.. టీడీపీ పరిస్థితి ఏమిటి..?- తెలుగు తమ్ముళ్ల మధ్య మొదలైన కొత్త చర్చ

విశాలాంధ్ర- రాజంపేట: అందరి చూపు రానున్న 2024 ఎన్నికల వైపే.. మొన్నటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న పలువురు ఆశావాహులు ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇప్పుడిప్పుడే తెరమీదకు వస్తున్నారు. నియోజవర్గంలో అన్నీ తామై నడిపిస్తామంటూ శపదాలు చేస్తున్నారు. రాష్ట్రంలోనే సామాజిక నియోజకవర్గంగా పేరున్న రాజంపేట టీడీపీ నుంచి బరిలోకి దిగేందుకు ఎవరికి వారు అధిష్టానంతో మంతనాలు చేస్తూ పోటీ పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో ఎవరికీ వారు పక్కా ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబును, నారా లోకేష్ ను, అచ్చం నాయుడును సైతం కలవడం రాజకీయంగా ప్రాధాన్యత నెలకొంది. రాజంపేట నియోజకవర్గంలో టికెట్ కోసం ప్రముఖ విద్యావేత్త, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు తెరమీదకు రావడంతో ఆ ఇద్దరిలో ఛాన్స్ ఎవరికి ఉంటుందనే చర్చ జోరుగా జరుగుతోంది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో అయోమయంలో ఉన్న క్యాడర్ కు భరోసా కల్పించాల్సిన తరుణంలో ఇద్దరు తెరమీదకు రావడంతో రాజంపేట టీడీపీకి కాస్త ఊరట నిచ్చినట్లయింది.

అక్కడ పార్టీకి నమ్మకంగా పని చేసే క్యాడర్ ఉంది. గతంలో పలు ఎన్నికల్లో విజయాలు సాధించిన చరిత్ర ఉంది. పార్టీని ఏకతాటిపై నడిపించే నాయకుడే లేడు. ఫలితంగా రాజంపేట తెలుగుదేశం పార్టీలో వర్గ బేధాలు అధికమయ్యాయని ఆరోపణలు వెలువెత్తుతున్నా యి. ఈ క్రమంలో ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో క్యాడర్ అయోమయానికి గురవు తున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు రాజంపేట టికెట్ ఆశించి తెరమీదకు రావడం రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు, రాజు విద్యాసంస్థల అధినేత చమర్తి జగన్మోహన్ రాజు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు రానున్న ఎన్నికల్లో రాజంపేట టిడిపి నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల మూడు నెలల క్రితం రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం అన్నమయ్య జిల్లాకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును ఇద్దరు నేతలు కలిశారు.ఆ ఇద్దరిలో ఎవరికి ఛాన్స్ ఇచ్చినా.. వచ్చే ఎన్ని కల్లో క్యాదరు కాస్త భరోసా ఉంటుంది. అయితే ఆ ఇద్దరిలో అవకాశం ఎవరికి ఉంటుందనే చర్చ ఇప్పుడు రాజంపేటలో హాట్ టాపిక్ గా మారింది. యువగళం పాదయాత్ర సమయంలో రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని సిద్దవటం మండలానికి వచ్చిన నారా లోకేష్ ను కూడా ఇరువురు నేతలు కలిశారు.అయితే గత కొంతకాలంగా రాజంపేట టీడీపీ నుంచి పోటీ చేసేందుకు ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు తనదైన శైలిలో నియోజకవర్గ కేంద్రంలో నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీరితోపాటు బత్యాల చెంగల్ రాయుడు కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. రాజంపేట అంటే సామాన్యులు పోటీ చేసే నియోజకవర్గం కాదు. ఏపీలోనే సామాజిక నియోజకవర్గంగా పేరున్న ఈ నియోజకవర్గంలో గత ఎన్నికలవరకు రెడ్డి సామాజిక వర్గానికి, బలిజ సామాజిక వర్గానికి మధ్యనే రెండు పార్టీల తరుపున బరిలో నిలిచేవారు. 2019 ఎన్నికల్లో -2లో

స్మార్ట్ స్ట్రీట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని మైదుకూరు రోడ్డులో జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ పనులను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మున్సిపల్ కమీషనర్ వెంకటరమణ య్యతో కలిసి పర్యవేక్షించారు. శానిటేషన్ గురించి అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ స్ట్రీట్ పనులను చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు కష్టాలు పట్టని సీఎం

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి -8లో

మురుగునీరు ఫుల్ - పారిశుధ్య చర్యలు నిల్



విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం పెద్దజూటూరు పం చాయతీ పరిధి లోని కుప్పగుట్టపల్లె గ్రామంలో గ్రామ నడిఒడ్డున మురుగునీరు ప్రవహిస్తోంది. కానీ పారిశుధ్య చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులు ఆవేదనకు గురవుతున్నారు. పరిశుభ్రత భారతావని కోసం కేంద్రం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాలల్లో పారిశుధ్య చర్యలు మెరుగుపర చడం తద్వారా గ్రామా లను సుందరంగా తీర్చిదిద్దడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కానీ ఇక్కడ కుప్పగుట్టపల్లె మాత్రం స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి విరుద్ధంగా ఉంది. గ్రామస్థులు మాట్లాడు తూ తమ గ్రామంలో మురుగునీరు ప్రవహి స్తున్నా అధికారులు చర్యలు తీసుకోలేద న్నారు. ఈ విషయం ప్రజా ప్రతినిధులు మొద లుకుని అధికారులకు వరకు తెలియ జేసినా వారిలో స్పందన కరువైందన్నారు. మురుగునీరు ప్రవహించే దారిలో నడవాలంటే నరకయాతన అనుభ విస్తున్నా మని వారు వాపోయారు. అదే మార్గం గుండి ఆంజనేయ స్వామి గుడికి వెళ్లాల్సి ఉందన్నా రు. మురుగు నీటి ఆటం కం వల్ల కనీసం ఆలయం వద్దకు చేరు కోలేకున్నామని వారు తెలిపారు. చిన్నగ్రామ మని చులక భావనో లేక ఎవ్వరు ఎటుపోతే మాకేమిలే అన్న అధికారుల అహంబావమో తెలియదుకానీ గ్రామంలో మురుగునీటి వల్ల మాత్రం అష్ట కష్టాలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి పరిస్థితి ఇలాగే ఉంటే తమ పరిస్థితి ఏమిట ని వారు ప్రశ్నిం చారు. ప్రస్తుతం వర్షా కాలం ప్రారంభమైం దన్నారు. మురుగు నీటికి తోడు వర్షపునీరు తోడైతే పరిస్థితి మరింత అధ్వానంగా ఉం టుందన్నారు. జిల్లా అధికారులు స్పందించి తమ గ్రామం లో పారిశుధ్య చర్యలు చేపట్టి, మురుగునీరు లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తిచేశారు.

లింగపల్లి ప్రధాన రహదారి

గుంతలమయం

అవస్థల్లో వాహనదారులు, ఆటోకార్మికులు

విశాలాంధ్ర- సిద్ధవటం : వైఎస్ఆర్ జిల్లా సిద్ధవటం మండల పరిధి లింగంపల్లి ప్రధాన రహదారి గుంతలమయం కావడంతో ద్విచక్ర వాహనదారులు ఆటో వాహనదారులు ఆ రహదారిన వెళ్లాలంటే అవస్థలు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికి చెరువు కుంటలా రహదారి జలమయం అయిపోతుంది. ప్రభుత్వాలు మారిన మా రహదారి పట్టించుకునే నాథుడు లేడని 108 అంబులెన్స్ మా గ్రామానికి రావాలన్నా కూడా ఇబ్బంది పడుతున్నారని ఆ ప్రాంత ప్రజలు తెలియజేశారు. పబ్లిసిటీలు తప్ప అభివృద్ధి శూన్యమని కనీసం రహదారులు కూడా వేసే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని జగనన్నకు చెపుదాం అనే కార్యక్రమంలో ఈ రహదారి గురించి చెప్పాలని ఆ ప్రాంత ప్రజలు తెలియజేశారు.

అయ్యప్ప భక్తుల పాదయాత్ర

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్ఆర్ జిల్లా వేంపల్లి నుంచి చక్రాయపేట మండలం గండి క్షేత్రం వరకు అయ్యప్ప భక్తులు శనివారం పాదయాత్ర చేశారు. వేంపల్లి కు చెందిన అయ్యప్ప భక్తులు సుబ్బారెడ్డి, బద్రి, మధు రెడ్డి, మోహన్ రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ఉదయం సూర్యోదయానికి ముందుగా కాలినడకన బయలుదేరి అనంతరం గండిక్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 దినములు కఠిన కఠోర నియమాలతో దీక్ష చేయడం వల్ల మానసిక రుగ్మతల తొలగిపోయి మనసుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఇటువంటి విధానాలు సగటు మనిషి ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని గురుస్వాములు చెబుతున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వీరాంజనేయ స్వామిని వేడుకున్నట్లు భక్తులు వెల్లడించారు.

118వ రోజుకు చేరిన భాగవత పఠనం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని దేవరకోనలో చేపట్టిన భాగవత పఠనం శనివారం నాటికి 118 వ రోజుకు చేరింది. చాతుర్మాస దీక్షల సందర్భంగా భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో దత్తరాజ మునీంద్రస్వామి నేతృత్వంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా దేవరకోణలో చాతుర్మాస దీక్షలు చేపట్టడం ఆనవాయితీ. ఈ ఏడాది చేపట్టిన ఈ చాతుర్మాస దీక్షలు ఈనెల 27వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా ముగుస్తాయని మీడియా చైర్మెన్ యాగంటి బాలకృష్ణారెడ్డి వెల్లడించారు కాగా వెలిదండ్లకు చెందిన గంగిరెడ్డి కుటుంబ సభ్యులు శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం ముగిసే వరకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని దైవ కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణా లయం కమిటీ చైర్మెన్ చల్లా రాజ గోపాల్ పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద అన్నదానం చేశారు. దాదాపు 1000మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నం, పప్పు, పెరుగన్నం, చిత్రాన్నంతో పాటు స్వీట్ బాదుషా అం ద చేశారు. రుచికరమైన భోజనాన్ని అందించిన రాజగోపాల్‌ను పలువురు అభినందిస్తున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం అందచేయాలని అన్నారు.

టపాసుల విక్రయాలకు బిల్లులు లేవు!

(మొదటి పేజీ తరువాయి) చేస్తున్నారని మండిపడుతున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న పటాకుల విక్రయాల యజమానులకు సంబంధిత అధికారులు ఏ విధంగా అనుమతులు యిచ్చారని విక్రయదారులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని ఓ ప్రధాన పత్రికా విలేకరి (విశాలాంధ్ర కాదు), ఓ రాజకీయ నాయకుడు పటాకుల విక్రయాలలో భాగమైనందున అధికారులు కూడా ఎటువంటి ఆంక్షలు విధించ కుండా అనుమతులు యిచ్చారని, సంబంధిత అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా రాజంపేట ఆర్‌డివో దీనిపై దృష్టి సారించి పటాకుల విక్రయాలలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, బిల్లులతో పటాకులు విక్రయాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని విక్రయదారులు కోరుకుంటున్నారు.

మలిశెట్టి ఆధ్వర్యంలో పవనన్న ప్రజా బాట

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆకుల వీధి, కొలిమి వీధి, బంగ్లాలు వీధి, గ్రామంలో జనసేన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం 125వ రోజు పవనన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలిశెట్టి జన సేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజల ను చైతన్య పంతులు చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేతకు పవన్ కళ్యాణ్ కు ఓట్లు వేసి జనసేన పార్టీని అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు గుండా రాజకీయాలు దోపిడీలు చేస్తూ వైకాపా పాలన కొనసాగుతుందని తెలిపారు. ఎదురు తిరిగిన వారిపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని నానా రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని వివరిం చారు. ఈసారి మళ్లీ జగనే అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బతకలేరని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు, కత్తి సుబ్బరాయుడు, పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్య ఆచారి , గోపి,నారా కిషోర్ ,జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ వ్యతిరేక ఓటును టీడీపీ వైపు తిప్పుకోవాలి

విశాలాంధ్ర - చెన్నూరు : వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును తెలుగుదేశం పార్టీ వైపు తిప్పుకోవాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంది రెడ్డి శివారెడ్డి లు పేర్కొన్నారు. శనివారం మండ లంలోని చెన్నూరు బూతు నెంబర్ 71 లో ఆ బూతు కన్వీనర్ జడ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పుత్తా నర్సింహారెడ్డి ఆదేశాల మేరకు "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలం దరూ కలిసికట్టుగా, సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీ ఓట్ల శాతాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరం కష్టపడితే అధికారం మనదేనని, వైసీపీ పాలనను ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తున్నారని, ఆ వ్యతిరేక ఓటును మనం సంపాదించుకునేందుకు ఆ వ్యక్తి దగ్గరికి వెళ్లి మన ప్రభుత్వ లక్ష్యాన్ని మనం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను వివరించి టిడిపి వైపు ఓటు మళ్ళించుకోవాలన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీదే అధికారం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పవన్ కన్వీనర్ ఆకుల చలపతి, అధికారి విశ్వం టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

ఆ ఇద్దరిలో అదృష్టం ఎవరికో?

(మొదటి పేజీ తరువాయి) అనూహ్య పరిణామాల కారణంగా బలిజ సామాజిక వర్గానికి చెందిన బత్యాల చంగల్ రాయుడు టిడిపి తరపున బరిలో నిలిచి ఓటమిపాలయ్యారు. వైసీపీ తరపున రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మేడా మల్లికార్జున రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచారు.2014 ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ తరుపున పోటీ చేసి గెలిచిన మేడా మల్లికార్జున రెడ్డి టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విప్ గా కూడా పని చేశారు. అయితే ఆ తర్వాత ఆయన కూడా అనూహ్యంగా టీడీపీకి గుడ్ బాయ్ చెప్పి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో టీడీపీ అధిష్టానం బత్యాల చెంగల్ రాయుడు ను నియోజకవర్గ ఇన్చార్జ్ గా నియమించి పార్టీఇన్చార్జి బాధ్యతలు కూడా ఆయనకే అప్పగించింది.వచ్చే ఎన్నికల్లో రాజంపేట సీటు పొత్తుల్లో భాగంగా జనసేనకు ఖరారు చేసే ఉద్దేశం ఉన్నందునే.. చంద్రబాబు కూడా ఎటు తేల్చడం లేదనే అభిప్రాయం కూడా పార్టీలో వ్యక్తమవుతోంది. టీడీపీ, జనసేన పొత్తు ఖరారైతే సీట్ల పంపకాలను బట్టి అప్పుడు చూడవచ్చన్న భావనలో ఆయన ఉన్నట్లు సమాచారం. రాజంపేట సీటు ఒక వేళ జనసేనకు కేటాయిస్తే.. టీడీపీ పరిస్థితి ఏమిటి..? అసలు రాజంపేట విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వ్యూహం ఏమిటి..? అనేది అంతుచిక్కడం లేదని చెప్పడంలో సందేహం లేదు.

తాగునీటి అవసరాలకు పనులు వేగవంతం చేయాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం 1.50 టీఎంసీలు నీటిని అమృత్ 2.0 పథకం ద్వారా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రిజర్వాయర్ నుండి కడప నగరానికి త్రాగునీటి అవసరాలకు కేటాయించారు. కావున సంబంధించిన అధికారులు పనులను త్వరితంగా చేపట్టి నగర ప్రజలకు వేసవికాలంలో త్రాగునీటి అవసరాలు ఇబ్బంది లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో మళ్లీ రూ.1000 కోట్లు అప్పు తీసుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ప్రకటన ద్వారా తెలుస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ ద్వారా రూ.500 కోట్లు (15 సంవత్సరాల వ్యవధి) ?500 కోట్లు (19 సంవత్సరాల వ్యవధి) అప్పు తీసుకుంటు న్నట్లు తెలుస్తుంది. ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పై తీవ్ర ప్రభావం చూపుతాయని కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ ప్రస్తావించినా ప్రభు త్వం తీరు మార్చు కోవడం లేదని, 2023-24ఆర్థిక సంవత్సరా నికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న అప్పులను ఆర్థిక మంత్రి ద్వారా లేదా సంబంధిత అధికారుల ద్వారా ప్రజలకు వివరిం చాలని శ్వేత పత్రం విడుదల చేయాలని పారదర్శ కంగా అన్ని వివరాలు ప్రభుత్వ వెబ్ సైట్లో ఉంచా లని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు చీకటి చార్లెస్, వెంకటరమణారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొవూరి శ్రీనివాసులు, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రెషర్స్ డే

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : స్థానిక అన్నమా చార్య ఇంజనీరింగ్ కళాశాలలో (అటానమస్) ఘనంగా ప్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ర్యాగింగ్ అనేది అసలు ఉండదని, కళాశాల ఆవరణలో ప్రతి విద్యార్థిని సోదర భావంతో మెలగాలని, పాఠ్యపుస్తకాల ద్వారా, అధ్యాపకుల ద్వారా పొందిన విజ్ఞానాన్ని క్షేత్ర స్థాయిలో ప్రయోగించి వాటి ఫలితాలను గమనించాల న్నారు. లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాన్న ఏమైనా విద్యతో పాటు క్యాంపస్ సెలక్షన్ నిర్వహిం చడంలో కూడా ముందున్నా మన్నారు. విద్యార్థు లు పట్టుదలతో ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు. అనంతరం విద్యా ర్థిని విద్యార్థులు చేసిన పలు సాంస్కృతి కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అన్ని విభాగాధిప తులు అధ్యక్షులు ఆధ్యాత్మిక సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రమోహన్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: చిత్రసీమలో 932 చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకుల హృదయాలలో విలక్షణ నటుడిగా ముద్ర వేసుకున్న సినీ నటుడు చంద్ర మోహన్ మృతి పట్ల జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తీవ్రసం తాపం ప్రకటించారు. రంగులరాట్నం చిత్రంతో రంగ ప్రవేశం చేసి పదహారేళ్ల వయస్సు, సిరిసిరి మువ్వలు, సాయిబాబ, శుభోధయం, జీవన తరంగాలు, శంకరాభరణం వంటి అనేక చిత్రాలలో నటించి ప్రేక్షక హృదయాలలో శాశ్వతస్థానం స్థాపించుకున్న ఆయన మరణం తెలుగుచిత్ర పరిశ్రమకు తీరని లోటుఅన్నారు. ఆయన 1990, 1994 సంవత్సరాలలో ప్రొద్దుటూరు రవి కళానికేతన్ వార్షికోత్సవాల్లో రెండుసార్లు పాల్గొన్నారని, ప్రొద్దుటూరు కళాకారులతో ఎంతో పరిచయం ఉన్నదని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన తెలిపారు.

ఫారెస్ట్ ప్రొడక్షన్ వాచర్లకు పది నెలలుగా జీతాలు లేవు

విశాలాంధ్ర-రామాపురం: రాయచోటి రేంజ్ పరిధిలోని ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్ట డానికి పాలకొండలో రక్షణ కల్పించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రొటెక్షన్ వాచర్లను నియమించారు. ప్రొటెక్షన్ వాచర్ల గా పనిచేస్తున్న వారికి గత పది నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రేంజ్ పరిధిలో దాదాపు 30 మందిపైగా ప్రొడక్షన్ వాచర్లు తమ విధులను నిర్వహిస్తున్నారు. రాత్రి అనగా పగలు అనగా పాలకొండకు కాపలగా ఎర్రచందనం అక్రమ రవాణా జరగకుండా అడ్డుకుంటూ పాలకొండలకు రక్షణ కల్పిస్తున్నా రు. ప్రొడక్షన్ వాచర్లకు జీతాలు రాకపోవడం చాలా దారుణమని పలువురు విమర్శిస్తున్నారు. చాలీచాలని జీతంతో రాత్రిపగలనకా పాలకొండకు కాపలాగా ఉంటూ అధికారులు ఎప్పుడూ పిలిస్తే అప్పుడు వారి వెంట పోతూ ఉంటారు. తమకు జీతాలు లేక పోవడం బాధాకరమని పలువురు ప్రొడక్షన్ వాచర్లో వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని తమ జీతాలను అందేలా చేయాలని పలువురు కోరారు.

ప్రైవేటు కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లిలో ఉన్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా క్లాసులు నిర్వహిస్తున్నారు. శనివారం మదనపల్లిలో ఉన్నటువంటి వివిధ ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి అక్కడి యాజమాన్యాలతో సెలవులు ఇవ్వాలని హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేష్ మాట్లాడుతూ గతంలో కూడా ఇలానే ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్న తరుణంలో ఏఐఎస్ఎఫ్ గా అనేక రకాలుగా కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఏ విద్యా ఉన్నతాధికారులు కూడా స్పందించలేదు ఇలా స్పందించకపోవడం వల్ల ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా కళాశాలలు నడుపుతున్నడంతో విద్యార్థులకు మానసిక ఒత్తిళ్లు ఎక్కువై అనేకమంది విద్యార్థులు వారి యొక్క మానసిక ఒత్తిళ్లు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారు. కాబట్టి జిల్లా విద్య ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్గా డిమాండ్ చేశారు. ఇదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవేట్ కళాశాలలు నడిపితే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వినయ్,సహాయ కార్యదర్శి కమలాకర్,సంతోష్, మనోహర్ ,సాయి, హరి, చందు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ అవార్డుల గ్రహీతలకు ఘన సన్మానం

- హాజరైన జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ

విశాలాంధ్ర-మదనపల్లి: అన్నమయ్య జిల్లా సీనియర్ సిటిజన్స్ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం మదనపల్లె పట్టణం స్థానిక జీఆర్టీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జరిగింది.శనివారం ఏ.పి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ అధ్యక్షతన కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాబ్,వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్,శకుంతలమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టరు రాజేష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా ఉండటం కోసం అవలంబించాల్సిన పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యలను రాష్ట్ర స్థాయి,జాతీయస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని సక్రమంగా అమలు చేసేవిధంగా ప్రభుత్వం, అధికారులను కలిసి కోరడం జరుగుతుందన్నారు.అనంతరం అన్నమయ్య జిల్లా స్థాయిలో అవార్డు గ్రహీతలకు డాక్టరు రాజేష్ కుమార్ దుశ్శాలువ,జ్ఞాపికలతో ఎన్.మునిగోపాలకృ,జిల్లా విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,జగన్ మోహన్,శకుంతలమ్మ,శంకరయ్యలను సత్కరించారు. అదేవిధంగా అవార్డు గ్రహీతలు డాక్టర్ రాజేష్ కుమార్లను పూలమాల, శాలువ,జ్ఞాపికలతో లతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,కుమార్, ఎన్.వి.నాయుడు, సరస్వతమ్మ, కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.కాగా కృష్ణమూర్తి, శకుంతలమ్మలను ప్రోగ్రామ్ ఆర్గనైజర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులందరు వారి ఆమోదాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు.అదేవిదంగా ఉస్మాన్ జమ ఖర్చులను వివరించి సభ్యుల ఆమోదం పొందారు.కార్యదర్శి గత మాసపు మినిట్స్ చదివి వినిపించారు.

ఆదిత్య కాలేజీలో టెక్సాక్షం ప్రోగ్రామ్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర-మదనపల్లి: ఎడ్యునెట్ ఫౌండేషన్, మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు యస్ఏపి ఇండియా ప్రైవేట్. లిమిటెడ్. సహకారంతో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్. సిఎస్సి మరియు ఈ సి ఈ బ్రాంచల చివరి సంవత్సరం విద్యార్థుల కోసం రెండు వారాల శిక్షణా కార్యక్రమం టచ్ స్కాం నిర్వహించారు. దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కంప్యూటర్ సైన్స్లో అభివృద్ధి చెందుతున్న రంగాలపై జ్ఞానాన్ని పొందారు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో వాలెడిక్టరీ ఫంక్షన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎన్. రామలింగారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్లో అభివృద్ధి చెందుతున్న రంగాల్లో జ్ఞాన సముపార్జన ప్రాముఖ్యతపై కొన్ని అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సతీష్ బాబు, ఎడ్యునెట్ ఫౌండేషన్ సీనియర్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ రామర్ బోస్, ప్లేస్ మెంట్ అండ్ ట్రైనింగ్ ఆఫీసర్ కె. మనోజ్ కుమార్, డాక్టర్ కె.వి. వర ప్రసాద్, , హెచ్ ఓ డి ఈ సి ఇ ఎండీ. షఫీ, వివిధ విభాగాల హెచ్ఓడీలు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న వైకాపా ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె : వైకాపా నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకం ఫుల్ - అభివృద్ధి నిల్ అని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా వెల్లడించారు.శనివారం స్థానిక బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు.వైకాపా నిర్వహించే సమావేశాలకు డ్వాక్రా మహిళలను బలవంతంగా తరలించడం దుర్మార్గ మన్నారు. డ్వాక్రా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత వైకాపాదేన న్నారు.అభయహస్తం పథకం ఏమైందని,డ్వాక్రా మహిళలు చనిపోతే దహన ఖర్చులకు ఇచ్చే రూ.5 వేలు ఎందుకు ఇవ్వలేదన్నారు.వైకాపా విధానాలతో రైతులు, కార్మికులు,కర్షకులు ఇలా అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.మరీ ముఖ్యంగా ముస్లింలకు ముఖ్యమంత్రి జగన్ తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ముస్లింల అభివృద్ధి కోసం జగన్ 26 వేల కోట్లు ప్రకటించారని,ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం ముస్లింలపై వారికున్న ప్రేమకు నిదర్శనమన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు పాలన ఎంతో అవసరమన్నారు.ఇప్పటికే ప్రజలు వైకాపా పాలనతో విసిగిపోయారని,వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బాలుస్వామి,నవీన్ చౌదరి, నాదెళ్ల శివన్న,నాగూర్ వలి,షంషీర్, ఇంతియాజ్, పూలకుంట్ల హరిబాబు, వేమయ్య, గిరీష్ కుమార్,రెడ్డి బా మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ అడుగుజాడల్లో నడుద్దాం

- మదనపల్లె కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్

విశాలాంధ్ర-మదనపల్లి: భారత జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని మదనపల్లి నియోజకవర్గం బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శనివారం మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భారతరత్న, ప్రముఖ స్వాతంత్రోద్యమ నాయకులు, భారత ప్రథమ విద్యామంత్రి అయిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి,పుష్పాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అడుగు జాడల్లో నడుద్దామని పిలుపు నిచ్చారు. రచయిత,కవి, పండితుడుగా,పత్రిక సంపాదకునిగా విద్యాభి, వృద్ధికి బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్రం వచ్చిన మొదటి ప్రభుత్వంలో దశాబ్ద కాలానికిపైగా విద్యాశాఖ మంత్రిగా సేవలందించి,విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, సాహిత్యానికి చేయూత నిచ్చిన మహనీయుడని కీర్తించారు.అనంతరం డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ మౌలానా 1888 నవంబర్ 11వ తేదీన పవిత్ర మక్కా నగరంలో జన్మించారని గుర్తు చేశారు.జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని హిందూ, ముస్లిం ఐక్యత కోసం జీవితాంతం పరితపించిన వ్యక్తి గుర్తు చేశారు.అల్ హిలాల్,ఇండియా విన్స్ ఫ్రీడం అనే గ్రంథాలను రచించి ప్రజలు చైతన్య పరిచిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంద్ర రెడ్డి,మహబూబ్ పీర్,సయద్, మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫి,పవన్ కుమార్ రెడ్డి,అల్లాబక్షు తోపాటు పలువురు కాంగ్రెస్ యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు లక్షల విలువ చేసే టపాసులు స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: అక్రమంగా ఉంచిన రెండు లక్షల విలువ చేసే టపాసులు స్వాదినం చేసుకున్నట్లు పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు కాకతీయ స్కూలుకు దగ్గరలో గల సాంబశివారెడ్డికి చెందిన ఇంటిలో రెండు లక్షల విలువ చేసే లైసెన్స్ లేని టపాసులను స్వాదినం చేసుకున్నామని తెలిపారు. అలాగే సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

అవార్డు అందుకున్న సందాని భాష

విశాలాంధ్ర-వాల్మీకిపురం:వాల్మీకి పురానికి చెందిన సందానీ భాష సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తూ స్థానిక హజరత్ ఖాజా పీర్ మస్తాన్ వలి దర్గా అధ్యక్షుడిగా ఉంటున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రదానం చేసి సత్కరించింది .క్వాజా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉర్దూ భాష అభివృద్ధికి అలాగే ఉర్దూ కవులను ప్రోత్సహించి మరిన్ని సేవా కార్యక్రమాలు సంధాని నిర్వహించడాన్ని ప్రభుత్వం గుర్తించి విజయవాడలో భారతదేశ తొలి విద్యామంత్రి స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా సందని భాషా కు డిప్యూటీ సీఎం అంజాద్ భాష చేతుల మీదుగా మెమెంటో ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంధాని భాషా మాట్లాడుతూ తనకు అవార్డు వచ్చేందుకు కృషిచేసిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ,రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి ఆగ మయుద్దీన్ ,మరియు రాష్ట్ర ఉర్దూ అకాడమీ, అవార్డుల నిర్వహణ కమిటీ సభ్యులకుకృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, డైరెక్టర్ అబ్దుల్ కలీం , మైనార్టీసంక్షేమశాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డ సంఘటన శనివారం ఉదయం కురబలకోట మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండకు చెందిన సయ్యద్ కుమారుడు సమద్(17) మదనపల్లిలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఈ క్రమంలో బైక్లో మదనపల్లికి వస్తుండగా మార్గమధ్యంలోని కురబలకోట మండలం, అంగళ్లు- మదనపల్లి రోడ్డులోని చేనేతనగర్లో జాతీయ రహదారి పనులు జరుగుతున్న ప్రదేశంలో కంకర పరిచి ఉండడంతో బైకు అదుపు తప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం అందించడంతో వారు వెంటనే వచ్చి క్షతగాత్రుని చికిత్స నిమిత్తం హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు బాధితునికి చికిత్స అందించి అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.

గడ్డివామి దగ్ధం

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమై 30000 రూపాయలు ఆస్తి నష్టం సంభవిం చినట్లు బాధితులు తెలిపారు మండలంలోని ఆర్ నడుంపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామానికి చెందిన రెడ్డివారి శంకరప్ప గడ్డివామి ప్రమాదవశాత్తు నిప్పు అంటుంది గమనించిన గ్రామస్తులు పుంగనూరు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక వాహనం వచ్చేలోపే మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు అగ్నిమాపక వాహనం సంఘటనా స్థలానికి వచ్చి మంటలు ఆర్పేందుకు సిబ్బందిప్రయత్నం చేశారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది 30 వేల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. తాను కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు గడ్డివామిలో మొత్తం ఇంటి సామాగ్రి ఉంచానని చెప్పాడు. ప్రభుత్వం తనని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

ముఖ్యమంత్రిని కలిసిన భూమిరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోజుల పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన నేపథ్యంలో జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గపు వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూమిరెడ్డి దివాకర్‌రెడ్డి ఆయనను కలిశారు. పార్టీ కార్య క్రమాలపై ముఖ్యమంత్రి దివాకర్‌ను పలు ప్రశ్నలు అడిగి సమాధానా లు విన్నట్లు సమాచారం. ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా పాత్ర కీలకంగా ఉండాలని వైఎస్ జగన్ సూచించినట్లు తెలుస్తోంది.

నేత్రదానం చేసిన బాలకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం యర్రగుడి పల్లి కి చెందిన (బసిరెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు) వెన్నపూస బాలకృష్ణ రెడ్డి (87 సంవత్సరాలు) నేత్రదానం చేశారు. శనివారం మరణించడంతో ఆయన భార్య సుబ్బమ్మ, కుమారులు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కుమార్తె సరస్వతి, అల్లుడు రామిరెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో ఆ కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే కార్నియాలను సేకరించి అంధత్వంతో బాధ పడుతున్న వారికి దానం చేయడం ద్వారా వారికి చూపు ఇవ్వడంతో పాటు మరణించినా కూడా ఈ లోకాన్ని చూసే అవకాశం దేవుడు మానవ జన్మకి దేవుడు ఇచ్చిన సువర్ణవకాశమన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ మరియు బృందం కృతజ్ఞతలు తెలిపారు.

పీస్ స్కూల్లో ఆటోల పోటీలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని పీస్ ఇస్లామిక్ ఇంటర్నేష నల్ స్కూల్ నందు శనివారం జాతీయ విద్య దినం పురస్క రించి కడప పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, కబడ్డీ, పరుగు పందెం, లెమన్ అండ్ స్పూన్, థ్రెడ్ అండ్ నీడిల్, ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ గౌస్ పీర్ తెలిపారు. అందులో గెలిచినా విద్యార్థులకు పాఠశాల తరుపున బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భం గా స్కూల్ డైరెక్టర్ సయ్యద్ గౌస్ పీర్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి మా స్కూల్ నందు విశాలమైన ఆట స్థలం ఉన్నందున విద్యతో పాటు ఆటపాటలలో ప్రావీణ్యం పొందేందుకు శిక్షణ కూడా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినోత్సవం ఘనంగా ఉపాధ్యాయుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సికె శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆజాద్ గొప్ప రాజకీయ వేత్త, భారతీయ విద్యా వ్యవస్థ నిర్మాత, ఉద్యమనేత, విద్యా ప్రమానాలనిర్వహణ, జాతీయసమైక్యత, సోదర భావం, మతసామరస్యం కోసం పోరాడిన కవి, పాత్రి కేయుడు అని చెప్పడము జరిగింది. ఉపాధ్యాయులు రామభూపాలరెడ్డి, అన్వర్, సుబ్బయ్య, ఎస్‌ఏ సత్తార్, బాలజోజి సురేంద్ర నాథ్ రెడ్డి, వెంకట రామిరెడ్డి, శేషారెడ్డి, నరసింహారెడ్డి, గురుప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే: ఎస్టీయూ

విశాలాంధ్ర-పులివెందుల: అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించని పక్షములో ఉద్యమం తప్పదని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన మాజీ కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డిలు హెచ్చరించారు. పులివెందులలోని రమణ ప్పసత్రం(సత్రం బడి) పాఠశాలయందు రీజనల్ కన్వీనర్ జి.మల్లేశు అధ్యక్షతన శనివారం నిర్వహించిన వార్షికకౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడు తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యా యుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో తీవ్ర ఆందోళనతో, మానసిక వేదనతో బతుకులు వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయకుండా చర్చల పేరుతో కాలయాపన చేసి, తీరా ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో సిపియస్ ను రద్దు చేయడం చేతకాక ప్రత్యామ్నాయంగా జిపియస్‌ను అమలు చేస్తామని చెప్పి,ఉద్యోగులను నిలువునా మోసం చేయడం తగదన్నారు. మనకంటే బడ్జెట్ తక్కువగా ఉన్న ఛత్తీస్గఢ్, రాజస్థాన్, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలు సిపియస్‌ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేస్తుంటే, మన ప్రభుత్వం మాత్రం కాకి లెక్కలతో సాధ్యం కాదని చెప్పడం సమంజసంగా లేదన్నారు. ఓపియస్ తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేదిలే దన్నారు. కుటుంబ అవసరాలు,పెళ్లిల్లు, వైద్య ఖర్చుల నిమిత్తమై ప్రతినెలా జీతాల నుండి మినహా యించి పొదుపు చేసుకున్న జడ్పిపియఫ్, ఎపిజియల్ఐ రుణాలు, ఫైనల్ పేమెంట్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసి, పెళ్లిల్లను వాయిదా వేసుకోవడం, అప్పులు చేసి ఆర్థికంగా నలిగిపోతు న్నారన్నారు. బోధనకు అడ్డంకిగా మారిన బోధనే తర పనులను తప్పించండి మహాప్రభో అంటే ఐదేళ్లు,పదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలు,జనగణన విధులనుండి తప్పించి, ప్రతిరోజూ నిర్వహిస్తున్న బోధనేతర పనులైన నాడు నేడు, మధ్యాహ్న భోజనం, టాయి లెట్లు, జెవికె తదితద వాటి నిర్వహణ,యాప్ ల అప్ లోడింగ్ లాంటి బోధనేతర కార్యక్రమాల విషయంలో పట్టించుకోక పోవడం అన్యాయమ న్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎ, పి.ఆర్.సి బకాయిలను చెల్లించాలని, సరెండర్ లీవ్ బిల్లులు, మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.చివరకు నెలవారీ జీతాలు కూడా ఎపుడు పడతాయో అనే గందరగోళంలో సగటు వేతన జీవి కాలం గడుపుతున్నాడన్నారు. జాతీయ విద్యావిధానం అమలు పేరుతో చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ కారణంగా ప్రభుత్వ విద్యారంగం తీవ్ర ప్రమాదంలో పడిందన్నారు. వెంటనే జి.వో నెంబరు 117ను రద్దు చేయాలన్నారు. సమస్యలపై సంఘాలు మాట్లాడితే విద్యాశాఖా మంత్రి కాళ్లు పట్టుకునైనా పనులు చేయించుకోవాలి అని చెప్పడం నిరంకుశత్వ ధోరణికి నిదర్శనమన్నారు. నిర్వహణ నిధులు విడుదల చేయకపోవడంతో పాఠశాలల నిర్వహణ మరింత భారంగా మారిందన్నారు. వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ తీరు మార్చుకుని,పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తదనంతరం జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.దాదాపీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శంకర్ రెడ్డి,నాగేంద్ర, మండల విద్యాశాఖాధికారి రామానాయుడు, జిల్లా బాధ్యులు బండి సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మునిబాబు, సీనియర్ నాయకులు శివరామిరెడ్డి, ప్రసాదరావు, మండలబాధ్యులు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మౌలానా అబ్దుల్ కలాం గొప్ప దేశభక్తుడు: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గొప్ప దేశభక్తుడని ఏపీపీఎస్సీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆజాద్ 143వ జయంతిని కాంగ్రెస్ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడు తూ ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదును ప్రధానం చేసిన విషయాన్ని తులసి రెడ్డి గుర్తు చేశారు. ఆయన పుట్టినరోజు నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం గా ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథరెడ్డి, నరసింహారెడ్డి, బద్రి, రామకృష్ణ, నామా వినయ్, బాలం సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సీఎం పర్యటన వద్దు బాబోయ్: ఇక ముఖ్యమంత్రి జగన్ పర్యటన వద్దు బాబోయ్ అంటూ ప్రజలు నెత్తిన నోరుబెట్టుకుని వాపోతున్నారంటూ డాక్టర్ తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం కడప జిల్లా పర్యటన జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. జిల్లాలో కరువు పరిస్థితి పై సమీక్షించి కరువు మండ లాలను ప్రకటిస్తారని జిల్లా ప్రజలు ఆశించినా కానీ అది జరగలేదన్నారు. వెంకీ పెళ్ళి సుబ్బి చావుకు వచ్చినట్లుంది ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఉందన్నారు. ప్రయాణికులు, ప్రజలు, డ్వాక్రా మహిళ లు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురైయ్యారన్నారు. దీంతో సీఎం పర్యటన వద్దు బాబోయ్ అంటున్నా రన్నారు. పుల్లన్న పులివెందుల సంతకు పోనూ పోయాడు. రానూ వచ్చాడు వట్టి చేతులతో అన్నట్లుంది జగనన్న పర్యటన తయారైందన్నారు.

నేడు శిల్పారామంలో సినీ నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని శిల్పారామం లో ఆదివారం సినీ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వారాంతపు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎర్రబల్లె తాండకు చెందిన మహేష్ ఆధ్వర్యంలో చిన్నారులు సినీ నృత్య ప్రదర్శనలు చేస్తారన్నారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు.

సంపద సృష్టి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలిచ్చే ఆవు లాంటి వారని అతను సంపద సృష్టించే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి అని నవ్యాంధ్ర ప్రదేశ్‌ను సృష్టించి ముందుకు తీసుకెళ్లి సంపద సృష్టించాడని అలాంటి వ్యక్తి పాలిచ్చే పాడి ఆవులాంటి వాడని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ అప్పులు చేసి కార్పొరేషన్‌ల నిధులు ఖాళీ చేసి సంపదను సృష్టించడం చేతకాక ఒట్టిపోయిన ఆవు లాంటి వారు వైఎస్‌జగన్ అని ఒంటిమిట్ట మండల టీడీపీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఆయన విశా లాంధ్రతో మాట్లాడుతూ మాజీ సీఎం చంద్ర బాబు నాయుడు విజన్ ఉన్న వ్యక్తి అని అతను ఎప్పుడు రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు కోరుకునే వ్యక్తి అని నిరంతరం కష్టజీవి అని 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి తప్పు చేయకుండా కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. తన కాలేజీ జీవితంలో కాలేజీ నాయకుడుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఒకానొక దశలో ప్రధానమంత్రి అయ్యే విధంగా ఎదిగిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ప్రస్తుత సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అధోగతిపాలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఎప్పుడు ప్రపంచ బ్యాంకుల మీద, ఆర్థిక బ్యాంకుల మీద ఆధారపడి అప్పుడు చేస్తూ పబ్బం గడుపుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని ఇలాంటి ముఖ్యమంత్రి మనకు కొన సాగాల్సిన అవసరం లేదన్నారు. రాబోవు ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్య మన్నారు. రాజం పేట నియో జకవర్గంలో బలమున్న నాయకుడు దమ్ము న్న నాయకు డు పోరాట యోధుడు చిన్నప్పటి నుంచి కష్టం చేసిన వ్యక్తి ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి, రైతు నాయ కుడు, పేదలపాలిట పెన్నిధి బత్యాల చెంగల్ రాయుడు అని 2024 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా గెలిపించుకొని చంద్రబాబుకు బహుమతి ఇస్తామన్నారు. చంద్రబాబు కడప జిల్లా ప్రజల తరపున చెంగల్‌రాయుడును ప్రమా ణస్వీకారం అనంతరం హోంమంత్రిగా చేసి కడప ప్రజలకు కానుక ఇవ్వాలని జోష్యం చెప్పారు.

వికలాంగులకు రూ.7000 పెన్షన్ ఇవ్వాలి :సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభు త్వం వికలాంగులకు ఇస్తున్న ఏడు వేల రూపాయలు పెన్షన్ పెంచి మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ పార్టీ ప్రదాన కార్యాల యంలో పాత్రికే యుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడు తూ విక లాంగులకు మూడు వేల రూపాయలు సరిపోదన్నారు. మంచంలో ఉన్న వికలాంగులకు 5000 రూపాయలు సరిపోదు, పదివేల రూపాయలు పెంచి మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగులు పెన్షన్ మీదే ఆధారపడి దుర్భర జీవనాన్ని కొనసాగి స్తున్నారన్నారు. ఇటువంటి వారికి పెన్షన్ పెంచి అందజేసి ఆదుకోవాలని కోరారు.

జిల్లాలో కరవు విలయతాండవం.. స్పందించని సీఎం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: ఉమ్మడి కడప జిల్లాలో భయంకరమైన కరువు నెలకొంది అయినా ముఖ్యమంత్రి జగన్ ప్రకటన ఏదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. పులివెందుల పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో ఈ దఫా కరువు విలయతాండవం చేస్తోంద న్నారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంలో లక్షలాది ఎకరాల పంటలు ఎండిపోయి రైతులు దిక్కుతెలియని పరిస్థి తుల్లో కాలం వెలిబుచ్చుతున్నారన్నారు. ఇటీవల రెండు రోజులు పాటు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు విచ్చేశారన్నారు. కరువుపై ఏదైనా ప్రకటన చేస్తారని జిల్లా ప్రజలు ఆశించార న్నారు.కానీ సీఎం ఎలాంటి ప్రకటన చేయకపోవ డంతో ప్రజలు నిరుత్సాహానికి గురయ్యారన్నారు. రెండు రోజుల పాటు జిల్లాకు విచ్చేసినా ఉమ్మడి కడప జిల్లాకు ఒరిగిందేమీలేదన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్య మంత్రి రైతాంగం సమస్యలు, కరువు తీవ్రతపై ప్రజా ప్రతినిధులతో అధికారులతో ఏ మాత్రం చర్చించక పోవడం దుర్మార్గమన్నారు. వైసీపీకి ఇరువురు పార్లమెంటు సభ్యులు, 10 మంది శాసన సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్ ఉన్నార న్నారు. కనీసం కరు వుపై సీఎంకు విన్నవించాలన్న ఆలోచన కూడా రాకపోవడం దారుణమన్నారు. పంటల బీమా ద్వారా రైతాంగాన్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చెబుతున్నా తమకైతే ఎలా ఆదుకుంటారో అర్థంకాలేదన్నారు. పసల్ బీమాను పక్కనబెట్టి వైఎస్సార్ పేరిట బీమా విధా నాన్ని తీసుకొచ్చారన్నారు. లోపబూఇష్టమైన వైఎస్సా ర్ బీమా వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కల్పించలేదన్నారు. అదే చంద్రబాబు హయాంలో రైతులకు అన్ని విధానా మేలు జరిగిందన్నారు. 25శాతం పంటల బీమా వచ్చేదన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయింది, చాలా గ్రామాలు మంచినీటి కోసం దప్పికపడుతున్నాయన్నారు. రైతాంగం గురించి ఆలోచించకుండా పులివెందు లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాని చెప్పడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పెద్దరంగాపురం గ్రామానికి చెందిన భూములను వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగించుకున్నారని, ఇప్పటి వరకు భూములు కోల్పోయిన రైతులకు నయాపైసా కూడా చెల్లంచలేదన్నారు. కరువు నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని, అలాగే కరువు నెలకొన్న నేపథ్యంలో రైతంగాం కోసం ప్రత్యేక వ్యవసాయ ప్రణాళికను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పెద్దపల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్‌గా బత్తల పవన్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా పెద్దపల్లి నియోజకవర్గ బిజెపి ఎన్నికల ఇన్చార్జ్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బత్తల పవన్ కుమార్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలలో పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గెలుపునకు నియోజకవర్గ ఇన్చార్జ నన్ను నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి, కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపారు. బిజెపి అభ్యర్థి గెలుపునకు తన వంతు కృషి చేస్తానన్నారు.

నిరాశ్రయులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మనఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలలోని నిరాశ్రయులకు, వృద్ధులకు, యాచకులకు ఓఆర్ఎస్ ఎనర్జీ డ్రింక్స్, పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సంస్ద చైర్మన్ అవ్వారు రవిశం కర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మేము చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షం గా పరోక్షంగా ఆర్థికంగా సహకరి స్తూ మాకు వెన్నుదన్నుగా నిలుస్తున్న మిత్రు లకు, సభ్యులకు, దాతలకు కృతజ్ఞతలు తెలుపు తూ దాతల సహాయ సహకారాలు వున్నంత కాలం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిస్వార్ధ హృదయం తో మరెన్నో చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అవ్వారు రవిశంకర్, ఉప్పల రామక్రిష్ణ, పుత్తా శివప్రసాద్, పుత్తా శివానంద, సామల చెంగయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామాల అభివృద్దే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తోందని వైకాపా మండల కన్వీనర్,వైస్ ఎంపిపి మిట్టపల్లి యదు భూషణ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్డు నుంచి సెట్టి వారి పల్లె వరకు శనివారం సీసీ రోడ్డు పనులను యదు భూషణ్ రెడ్డి స్థానిక వైకాపా నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు.నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహాయ సహకారంతో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు నిర్మాణం చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జే.సి.యస్.కన్వీనర్ ఖాదర్ మొహియుద్దీన్, ఉపసర్పంచ్ వెంకట రత్నం,సచివాలయ కన్వీనర్ సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్ట్ గంగాధర్ నాయుడు వైకాపా నాయకులు సుధాకర్ రెడ్డి,నాగేశ్వర్ రావు ,నాగభూషణ నాయుడు,సూరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుట్టా మహేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చెంచు కాలనీలో మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భద్రి పల్లె సర్పంచ్ గుత్తి మల్లేశ్వరి భర్త నారాయణ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో 500 మందికి పేదలకు అన్నదానం రెండు వందల మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

రామిరెడ్డికి యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి నివాళి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రమైన సుండుపల్లెలో నివసిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ డిజిటల్ రామిరెడ్డి(62) మృతి చెందారు. సానిపాయి మార్గంలోని వానరాచల్లె నుంచి సుండుపల్లెకు వస్తున్న రామిరెడ్డి ద్విచక్ర వాహనంను ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదంలో రామిరెడ్డికి తీవ్రంగా గాయపడి తిరుపతిలోని సంకల్ప హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధ రాత్రి మృతి చెందారు.దీంతో రామిరెడ్డి మృత దేహాన్ని కుటుం బ సభ్యులు సుండుపల్లెకు తీసుకు వచ్చారు.శనివారం ఉదయం నుంచి మృతుని బందు మిత్రులతో పాటు పలువురు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పిం చారు. రాజంపేట నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,మాజీ జడ్పీటిసి యర్రపు రెడ్డి జయమ్మ,రాష్ట్ర పర్యాటక శాఖ బోర్డ్ డైరెక్టర్ అజంతమ్మ,పలువురు ప్రజా ప్రతినిదులు,వివిధ పార్టీల నాయకులు రామిరెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర -సుండుపల్లె : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినమైన నవంబరు 11న జాతీయ విద్యాదినోత్సవాన్ని ప్రాథమిక పాఠశాల సుండుపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యమ్.ఇ. ఓ రవీంద్రా నాయక్, యస్.టి. యు మండల అధ్యక్షులు ఆరిఫుల్లా, సీనియర్ హిందీ ఉపాధ్యాయు లు మహబూబ్ బాషా , యమ్. ఇ.ఓ రవీంద్ర నాయ క్ ఎస్టీయూ నాయకులు ఆరిఫుల్లా, గణపతి, భీంలా నాయక్, మహబూబ్ బాషా, ఇస్మాయిల్, ,మణికంఠ, కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్‌లపై ఆక్రమణలు

పట్టి పీడిస్తున్న ట్రాఫిక్ సమస్య ..పట్టని పోలీసులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం రైల్వేకోడూరు మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య పట్టి పీడిస్తుంది. మరో పక్క శబ్ద కాలుష్యం పెరిగిపోయింది. ఇరువైపులా పుట్ పాత్ ఆక్రమణలతో ఇరుకు రహదారులుగా మారిపోయాయి.మరో పక్క ఇడ్లీ బండ్లు, ఆఫిల్, జామపండ్లు, టెంకాయల బండ్లు, ఆటోలు, మోటార్ బైక్ లు రహదారిపై అడ్డ దిడ్డంగా ఉంచి ట్రాపిక్ సమస్యలకు కారణం అవుతన్నారు.108 అంబులెన్స్ వాహనాలు కూడ ఇబ్బందులకు గురౌతున్నాయి.లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురి చేస్తున్నారు.ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐ లు, నలుగురు ఎఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోం గార్డ్స్ ఉన్నప్పటికీ ట్రాఫిక్ సమస్య అదుపులోకి రావడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. పోలీసులు ఉన్నారా లేరా అని స్థానికులు, వాహనదారులు విమర్శిస్తున్నారు. 16 జూన్ 2023 న శుక్రవారం సాయంత్రం రాజంపేట డిఎస్పీ విఎన్ కె చైతన్య, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, సర్పంచ్ బుడిగి శివయ్య ఉపసర్పంచ్ తోట శివసాయి, పంచాయితీ ఇఓ, గత సిఐ ఎస్.విశ్వనాధరెడ్డి, ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు టోల్ గేట్ వద్ద,పాత బ బస్టాండ్ వద్ద, చిట్వేల్ రోడ్డు లో ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు.6 నెలలు అవుతున్నా ఇంత వరకు ట్రాఫిక్ పై దృష్టి పెట్టలేదని స్థానికుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.పోలీసులు చుట్టపు చూపుగా రోడ్డు మీదకు వచ్చి తమకు నచ్చిన రీతిలో జరిమానాలు వేసి ఆరోజు కు చాలని వెళ్లి కార్యాలయంలో కూర్చుని తమ విధి నిర్వహణకే పరిమితమవుతూ ఉండటం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వాహనదారుల నుంచి,ఆటో డ్రైవర్ల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఆటోలను,మోటర్ బైక్ లను గాలిలో నడుపుతున్నారు. ట్రాఫిక్ సమస్య నిర్మూలన కోసం గతంలో మూడు బ్లూ కోట్ వాహనాలను ప్రారంభిం చారు.ప్రస్తుతం ఒక బ్లూ కోట్ వాహనం కనిపిస్తుంది.ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఏదో ఒక ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పట్టి పీడిస్తున్నది. వాహనాని సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్,రోడ్ పర్మిట్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపుతున్నారు. పోలీసులు తనిఖీ చేసే సమయంలో పోలీసులను చూసి వాహనాలను దారి మళ్లించి తప్పించుకుం టున్నారు. దొంగిలించబడిన వాహనాలకు నెంబర్ ప్లేట్లు మార్చివేసి తిప్పుతున్నట్లు సమాచారం.హెల్మిట్ వేసుకుని మోటార్ బైక్ డ్రైవింగ్ చేయాలని, కార్లు నడిపే వారు సీటు బెల్టు వేసుకుని డ్రైవింగ్ చేయాలని పోలీసులు ఎంత చెప్పినా వారి చెవికి ఎక్కడం లేదు.శబ్ద కాలుష్యం పూర్తిగా పెరిగిపోయింది.బుల్లెట్ ల సౌండ్ విపరీతంగా పెరిగి పోయింది. పోలీసుల నుండి తప్పించుకోవడానికి కొన్ని వాహనాలకు, మోటర్ బైక్ లకు నెంబర్ ప్లేట్లు ముందు గాని, వెనుక గానీ ఒకే వైపు నెంబర్ ప్లేట్ ఉంటుంది.నెంబర్ ప్లేట్ మీద ఒక అంకె చిన్నది, మూడు అంకెలు పెద్దవి గా ఉన్నాయి.ఈ విధంగా ఉండడం వలన యాక్సి డెంట్స్ చేసి వెళ్లే బైక్ లను వెంటనే నెంబర్ ను గుర్తు పట్టలేకపో తు న్నారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం నెంబర్ ప్లేట్ పైన నెంబర్ మాత్రమే ఉండాలి. నెంబర్ ప్లేట్ పైన సినీమా హీరో పేరు, ప్రేమికుల పేర్లు,పార్టీల గుర్తులు, సింబల్స్ తదితర వాటిని వేసుకున్నారు. వీటి మీద పోలీసులు గానీ, బ్రేక్ ఇన్స్పెక్టర్ గాని పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి.బుల్లేట్ బైక్ ల సౌండ్, అతి వేగం తదితర సమస్యలు పోలీసులకు సవాల్ గా మారాయి.బుల్లేట్ బైక్ లు నడిపే యువకులు, విద్యార్థులు మహిళల దగ్గర కు పోయి సౌండ్ పెంచడంతో మహిళలు భయపడిపోతున్నారు. పోలీసులకు చెప్పిన పట్టించుకోలేదని మహిశల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. మసీదుల వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద సౌండ్ లేకుండా పోవడం వలన పోలీసులకు తెలయయడం లేదన్నారు.716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారి పై రాత్రి,పగలు గస్తీ తిరిగే పెట్రోలింగ్ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలబెట్టి ఉంటున్నారు. ప్రమాదాలను గుర్తించడంలో విఫలమవుతు న్నారని విమర్శలు వినపడుతున్నాయి.మైనర్ పిల్లలు వాహనాలను, బైక్ లను డ్రైవింగ్ చేస్తున్నారు. పోలీసుల ముందరే డ్రైవింగ్ చేసుకుంటూనే వెలుతున్నా పట్టించుకోలేదని అరోపణలు వినిపిస్తు న్నాయి. రోడ్డు దాటి వెల్లాలంటే భయపడుతున్నారు. కోడూరులో జనాభా పెరిగి పోయింది. వాహనాలు పెరిగిపోయాయి రోడ్లు విస్తరణ మాత్రం పెరగలేదు. దీంతో ట్రాపిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, పోలీసులు, పంచాయితీ సిబ్బంది తదితరులు స్పందించి రోడ్డు విస్తరణకు, ట్రాఫిక్ సమస్య నిర్మూలనకు కృషి చేయాలని వాహన దారులు కోరుతున్నారు.

డాక్టర్ అంజద్ అలీ బేగ్ డిప్యూటీ సీఎంచే అవార్డు

విశాలాంధ్ర-పీలేరు: విజయవాడలో ఇందిరా గాంధీ స్టేడియంలో ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డ్ అందుకున్న పీలేరు కు చెందిన డాక్టర్ అంజద్ అలీ బేగ్. ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడి గా అవార్డ్ ను డిప్యూటీ సీఎం అంజాద్ అలీ చేతులు మీదుగా విజయవాడ లో ఇందిరా గాంధీ స్టేడియంలో భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పీలేరు కు చెందిన డాక్టర్ ఆంజద్ అలీ బేగ్ అందుకున్నారు. ఈయన తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఉర్దూ డిపార్ట్మెంట్లో అకాడమి టీచింగ్ అసిస్టెంట్గా పని చేస్తున్నారు. ఇతనికి ఈ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడి అవార్డ్ అందుకున్న ందుకు మిత్రులు అభినందనలు తెలియజేశారు.

మంచూరులో మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర-వాల్మీకిపురం:వాల్మీకిపురం మండలం మంచూరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ శుక్రవారం వైసీపీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు .ఏపీకి జగన్ ఎందుకు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వైసీపీ జెండా ఎగురవేసి పార్టీ మండల అధ్యక్షుడు నీళ్ల భాస్కర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని జగనన్న ప్రవేశపెట్టిన పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని అన్నారు.గ్రామంలో స్థానిక వైసిపి కార్యకర్తలతో కలిసి జెండాలు పంపిణీ చేసి ప్రచార కరపత్రాలను అంద అందజేశారు.స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఎంపీడీవో షబ్బీర్ అలీ ప్రభుత్వ పథకాలను తెలియపరచి ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల మండల అధికారులు, వైసీపీ పార్టీ నాయకులు ,గృహ సారథులు ,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

గతప్రభుత్వంతోనే వడ్డెర్లకు చేయుత

వడ్డెర్ల నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల రామస్వామి

విశాలాంధ్ర-పీలేరు:- టీడీపీ ప్రభుత్వంలోనే వడ్డెర్లకు అన్ని విధాల ఆదుకోవటంతో పాటు చేయుత ఇవ్వడం జరిగిందని వడ్డెర్ల నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల రామస్వామి తెలిపారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలో జరిగిన వడ్డెర్ల సభ వైయస్సార్ జగన్ సభగామారిందని అన్నారు.ఆ సభలో వైయస్సార్ పార్టీని పొగడడం కోసమే సభ జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. వైయస్సార్ పార్టీతోనే వడ్డెర అభివృద్ధి చెందిందని, వైయస్సార్ పార్టీతోనే వడ్డెర అభివృద్ధి చెందిన వారిని మూడు కార్పోరేషన్ గా విభజించామని వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలపడం జరిగిందని అన్నారు. ఒకటిగా ఉన్న వడ్డెర్లను మూడుగా విభజించి పాలిస్తున్న ఈ ప్రభుత్వంలో ఒక్కటిగా చేయాలి తప్ప విభజించు పాలించు పద్ధతి చేయకూడదని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలోనే చంద్రబాబు నాయుడు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం సత్యపాల్ కమిటీని వేసి రాష్ట్రమంతా పర్యటించి నివేదిక కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా వడ్డెర్లకు విడుదల కాలేదని అన్నారు. నిన్న జరిగిన వడ్డెర్ల మహాసభలో ఈ ప్రశ్నకు జవాబు ఇవ్వాలని ఆయన దుయ్యబట్టారు. గత ప్రభుత్వం బీసీల ఆదరణ పథకం ద్వారా వెయ్యి కోట్ల రూపాయల పనిముట్ల కోసం వారి వారి కులాల వారిగా కేటాయించి లబ్ధి పొందారని తెలిపారు. మొత్తానికి వడ్డెర్లకు ఈ ప్రభుత్వంలో ఇప్పటికీ గుర్తుతెచ్చుకుందని ఓటు బ్యాంకు ద్వారా గెలవాలనుకుంటే అది సాధ్యం కాదని రామస్వామి పేర్కొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి

సీపీఐ ఆధ్వర్యంలో క్యాండిల్స్ తో నిరసన

విశాలాంధ్ర-పీలేరు: ఆత్మరక్షణ పేరిట పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని తక్షణమే ఆపాలని, కాల్పుల విరమణ అమలు చేయాలని, గాజాలో చిన్నారులు, మహిళలకు రక్షణ కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ ముస్లిం మత పెద్దలు అల్లా ఉద్దీన్ డిమాండ్ చేశారుపాలస్తీనా కు మద్దతుగా శుక్రవారం వామపక్షాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు పీలేరు అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో సాయంత్రం క్యాండిల్స్ తో ముస్లిం మత పెద్దలతో కలిసి నిరసన తెలిపారు.యుద్ధం వద్దు ప్రపంచ శాంతిని నెలకొల్పాలని, అమెరికా సామ్రాజ్య వాదం నశించాలని నిరదించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తీనాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పాలస్తీనా గాజా లో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు కారనంగా మహిళలు పసిపిల్లలు వేలాది మంది ప్రాణాలను పోగొట్టుకున్నారని తెలిపారు పలస్తీనా ప్రజలపై యూదుల దురహంకారాన్ని ఇజ్రాయిల్ ప్రదర్శిస్తోందని నాయకులు దుయ్యబట్టారు. గాజాలో కిరాతకమైన రీతిలో మారణహోమం సాగిస్తోందని, శరణార్థి శిబిరాలు, ఆసుపత్రులపై దాడులు చేస్తున్నారన్నారు తక్షణమే కాల్పుల విరమణ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . అమాయకులను హింసించడం,వేదించడం చంపేయడం ద్వారా సమస్య తీవ్రతరం అవుతుందేకానీ సమస్యలు పరిష్కారం కాదన్నారు.ఇజ్రాయిల్ కు అమెరికా దాని మిత్ర దేశాలు ఆర్థిక,సైనిక, సాయుధ సహాయాన్ని అందిస్తుండటం ఆక్షేపనీయమన్నారు .కాల్పుల విరమణ కోసం స్వరం పెంచడం అనివార్యం అన్నారు.ఇందుకు భారతీయులంతా కలిసి రావాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు చిరంజీవి, ముస్లిం మత పెద్దలు కరీమ్, మహమ్మద్ భాషా, అడ్వకేట్ సౌకత్ అలీ,గెడీ భాషా, వెంకటరమణ,కృష్ణయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ పేరుతో దళితులను దగా చేస్తున్న బిజెపి

విశాలాంధ్ర-పీలేరు: మాల మహానాడు ఐక్యవేదిక పీలేరు ప్రాంతీయ కార్యాలయం నందు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం లో ఇవాళ దేశంలో 5 రాష్ట్రాల్లో ఎన్నికల జరుగుతుండగా బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల్లో నిజంగా దళితుల అభివృద్ధి పై చిత్తశుద్ధిగాని ఉంటే ఐదు రాష్ట్రాల్లో దళితులని సీఎం గా ప్రకటించాలి .ఏమాత్రం ప్రభుత్వానికి చితసుద్ది లేకుండా దళితులంటే అంటరాని వారిగా అవహేళనగా కులాల ఉచ్చులో చాలా నీచంగా చూస్తున్న బిజెపి ప్రభుత్వం ,మనువాద పార్టీ ఆర్ఎస్ఎస్ ముసుగులో విశ్వహిందూ పరిషత్తు వ్యవస్థను పెట్టుబడి వ్యవస్థకు కొమ్ము కాస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం వర్గీకరణ పేరుతో దళితులను దగా చేసినటువంటి భారతీయ జనతా పార్టీ నిజంగా మీకు దళితులపైన చిత్తశుద్ధి ఉంటే మరి 1991 లో ఉన్నటువంటి ఎస్సీ జనాభా నిష్పత్తి ప్రకారం మరి 2023లో రిజర్వేషన్ శాతాన్ని పెంచండి .మీరు నిజంగా అభివృద్ధి కోరుకున్నట్టయితే రాజ్యాంగంలో ఉన్నటు వంటి మా హక్కులను స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగ పరమైన ,రాజకీయ పదవులను మీరు పాలించే రాష్ట్రలలో ఇవాళ భారత దేశంలో మరి 27 కేంద్ర పాలిత రాష్ట్రాలతో కలిపి రాష్ట్రాలలో మీకు నిజమైనటు వంటి దళితమైన ప్రేమ ఉంటే మరి దాదాపు భారత దేశంలో 40 కోట్ల మంది షెడ్యూల్ క్యాస్ట్ ఉన్నటువంటి జనాభా ఉన్న మా ఓటర్లతో మీరు గద్దెనెక్కుతూ మరి మేము సీఎం అభ్యర్థిగా మీరు ప్రకటించి ,మీకు మా మీద నిజమైన ప్రేమ ఉంటే ప్రకటించండి .మరి అలా ప్రకటించ కుండ మీ ఓటు స్వలాభం కోసం మీ మనువాద పార్టీ కోసం కార్పొరేట్ వ్యవస్థలను పెట్టి పోషిస్తూ అలాంటి పార్టీ కోసం మమ్ములను విచ్చిన్నం చేసే దానికి మీరు వర్గీకరణ పేరుతో దళితులు ను దగ చేస్తున్నారు.మీకు నిజంగా దళితులపైన ప్రేమ ఉంటే అభివృద్ధి చేయాలంటే నిజంగా మీరు ఈ ఐదు రాష్ట్రాల్లో సీఎం అభ్యర్థి దళితులు ప్రకటించాలి రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరి భారతదేశంలో ఉన్నటువంటి రాష్ట్రం జరిగే రాష్ట్రాల్లో సీఎం అభ్యర్థిగా ప్రకటించడం మాకు కావాలి. అదేవిధంగా గౌరవ సుప్రీంకోర్టు వారు గతంలో వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం అని, వర్గీకరణ చెల్లుబాటు కాదు అని గత ప్రభుత్వానికి ఈ పాలక్ పక్షాలకు మొటిక్కాయ వేసిన విషయం బిజెపి ప్రభుత్వం వారు మర్చిపోయినట్టున్నారు కావున గౌరవ సుప్రీం కోర్టు వారిని అత్యున్నత న్యాయస్థానాన్ని గౌరవిం చాలని,జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ పెంచండి . కళ్ళు బొల్లి మాటలతోమాటలు మీ స్వార్థ ప్రయోజన కోసం మమ్మల్ని దగా చేస్తే నిజంగా మీకు మాల మాదిగలు రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా ఓటు రూపంలో మీకు రాజకీయంగా సమాధి చేస్తామని మాల మహానాడు ఐక్యవేదిక హెచ్చరిస్తున్నాం. మేము డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా మీరు మాకు రాజ్యాంగంలో ఉన్నటువంటి మా రిజర్వేషన్ శాతాన్ని మాకు పెంచండి. మా రిజర్వేషన్ శాతం లో మా కడుపు కొట్టి మనువాద పార్టీలకి కొమ్ము కాసినటువంటి మీరు మమ్మల్ని దగా చేయడానికి వస్తున్నారా? ఇకపైన మీకు ఆటలు సాగనివ్వం అని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ తెలియజేశారు. ఈ సమావేశంలో రాయల సీమ రీజినల్ కన్వీనర్ చీకటిపల్లి రామాంజనేయులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి నిసాని రామాంజులు గారు చిత్తూరు జిల్లా మహిళాఅధ్యక్షురాలు కొత్తకోట రెడ్డమ్మ ,సెక్రటరీ గారు ధారా సుబ్రమణ్యం ,జిల్లా గౌరవ సలహాదారులు దుబ్బ భాను ప్రకాష్ చిత్తూరు జిల్లా నాయకులు పల్లం నాగరాజు తిరుపతి జిల్లా నాయకులు రెడ్డప్ప కె.వి పల్లి మండల అధ్యక్షులు ఊటుపల్లి వెంకటరమణ , సుండుపల్లి మండల అధ్యక్షుడు చెరువు రాజేంద్ర కమిటీ సభ్యులు చదివేలు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా ఆజాద్ జయంతి

విశాలాంధ్ర-కలికిరి: పట్టణంలోని శ్రీనివాస కళాశాలలో వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి విద్యా మంత్రి మౌలానా జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలో జాతీయ విద్యా దినోత్సవం వార్షికంగా నిర్వహించబడుతుంది.దేశం యొక్క ప్రస్తుత పనితీరును మూల్యాంకనం చేయడం మరియు మెరుగుపరచడంలో ఆజాద్ అందించిన సహకారాన్ని గుర్తుచేసుకోవడానికి జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఖాదర్ బాషా, అధ్యాపకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అందరికి దీపావళి శుభాకాంక్షలు

టీడీపి జాతీయనేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: -చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, నరకాసుర సంహారం జరిగిన పుణ్య ఘడియలను స్మరించు కుంటూ జరుపుకొనే పండుగ దీపావళి. అలాంటి దీపావళి పండుగను పురస్కరిం చుకుని తెలుగు రాష్ట్ర ప్రజలకు తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరునియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.చీకట్లను పారద్రోలి జీవితంలో వెలుగులు నింపే దీపావళి నాడు ప్రజలందరికి శుభం చేకూరాలని అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని, సరికొత్త వెలుగులతో ప్రజలందరీ జీవితాలు ప్రకాశించాలని ఆకాంక్షించారు.

కార్పెంటర్స్అసోసియేషన్ మండల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు పట్టణం లోని తిరుపతి రోడ్డులో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ హెచ్ 195 అనుబంధముతో పీలేరు మండల కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగినది. కమిటీ నాయకులు. గౌరవ అధ్యక్షులు. పి. చంద్రమౌళి ఆచారి,గౌరవ సలహా దారులు సి.మహబూబ్ బాషా విశిష్ట గౌరవాధ్యక్షులు జి. వెంకటరమణ, అధ్యక్షులు కె. మహేష్ ఆచారి,ఉ పాధ్యక్షులు కె. చెంగయ్య చారి,.ప్రధాన కార్యదర్శి బి. రెడ్డప్పచారి సంయుక్త కార్యదర్శి.పి. జాఫర్ ఖాన్ కోశాధికారి పి. నాగేంద్ర చారి కమిటీ మెంబర్స్. ఎం. నాగరాజా ఆచారి,జి. లక్ష్మణ చారి పి. సాయి కృష్ణ కె.ఓం ప్రకాష్ . డి.హరీష్ బి శివ,ఎన్. ప్రవీణ్,పి. సాయి కృష్ణ, కె.ఓం ప్రకాష్,డి.హరీష్,బి శివ ఎన్. ప్రవీణ్ ఎన్నుకోవడం జరిగింది.

లఘు చిత్ర నిర్మాణం ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు : ఎస్ఎఫ్ సురేష్ ప్రొడక్షన్స్ బ్యానరులో రచయిత ఆనంద్ అందించిన స్క్రిప్ట్ తో సుహేల్ డిఓపి, దర్శకుడిగా 'రౌద్రముఖి' లఘు చిత్ర నిర్మాణం ప్రారంభించినట్లు నిర్మాత సురేష్ తెలిపారు. శుక్రవారం పీలేరు కోటపల్లి లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చిత్ర నిర్మాణానికి ముందు పూజా కార్యక్రమాలు జరిగాయి. మూఢనమ్మకాలు ఎలాంటి దుష్ఫరి మాణాలకు దారితీస్తాయి అన్న బ్యాక్ డ్రాప్ తో ఈ లఘు చిత్రం నిర్వహిస్తున్నట్లు దర్శక, నిర్మాతలు తెలిపారు. తలకోన, దేవరకొండ, పీలేరు పరిసర ప్రాంతాల్లో రెండు షెడ్యూళ్లలో చిత్ర నిర్మాణం జరగనుందన్నారు. ఈ లఘు చిత్రంలో ప్రధాన పాత్రల్లో 'ఆల్ ది బెస్ట్' ఖాదర్ బాష, సురేష్, మల్లి, బాబ్జాన్, రాజు, మహేష్, అమ్ములు, సాక్షి, నాజర్, ప్రభ, బాలనాటి ఆరాధ్య, తరిగొండ రాధాకృష్ణ ఉన్నారు.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా సమైక్యంగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఇన్చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జకియా ఖానం, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీ పి. మిథున్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్‌లు శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. లోకకంటకుడైన నరకాసురుడనే రాక్షసుని సంహరించిన ఆనందంలో ఇంటింటా దివ్య వెలుగుల దీపాలను వెలిగిస్తూ ఆనందోత్సాహాల మధ్య ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకుంటారని భారతీయ పురాణాలు చెబుతున్నాయి. చెడును త్యజించి మంచిని పెంచాలని మతాబులు, చిచ్చుబుడ్లు, కాకరవత్తులు వెలుగులతో జిల్లాలో ప్రతి ఇంట శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గృహప్రవేశ వేడుకల్లో సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డులో మైదుకూరు ఖ్యాతీశ్వర్ ఫ్యామిలీ నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో
జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు భారతదేశపు మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 135 జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మరియు అధ్యాపకులు ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారు స్వాతంత్రానంతరం దేశానికి విద్యా రంగంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చి విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెట్టారని వివరించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో ఏఐసీటీఈ వ్యవస్థాపన,ఖరగ్పూర్ ఐఐటీ స్థాపన ,యుజిసి నియామకం, సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ వంటి వ్యవస్థలను స్థాపించి దేశాన్ని విద్యా రంగంలో అగ్ర స్థానానికి తీసుకెళ్లారని వివరించారు. స్త్రీలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అమలు చేయాలని గట్టిగా నొక్కి వక్కాణించారని గుర్తు చేశారు. . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవీఎంలకు స్ట్రాంగ్ రూముల ఏర్పాటును తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి ఈవీఎంల కొరకు రాయచోటిలోని సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేయబోయే స్ట్రాంగ్ రూములను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల భద్రత పగడ్బందీగా ఉండాలని, ఎటువంటి లోపాలు ఉండకూడదని పోలీసు శాఖ వారికి సూచించారు. స్ట్రాంగ్ రూముల ఏర్పాటుకు సహకరించాలని సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్‌ని కోరారు. అందుకు వారు పూర్తి సహకారాన్ని అందిస్తామని కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ కృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, వివిధ పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక దీపావళి

- జాగృతిచేసే చైతన్య దీప్తిల శోభావళి... - ప్రతి ఇంటా ఆనందదివ్వెలు వెలగాలి
- దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు ప్రతీకగా దీపావళి నిలిస్తుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయాలకు ప్రతిరూపం దీపావళి అని పేర్కొన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావాళి అని, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఈ దీపావళి అని ఆయన తెలిపారు. దీపావళి అంటే దీపాల వరుస ఈ దీపావళి ఆంధ్రప్రదేశ్‌కు విజయాల వరుస కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ సకల శుభాలు, శాంతి సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు అందాలని, ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని, అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞానపు వెలుగులు, ఆనంద దివ్వెలు వెలగాలని ఆయన ఆకాంక్షించారు.మన రాయచోటి నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శ్రీకాంత్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలి:డిఈవో

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు నవంబర్ 28, 29 వ తేదీన నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ఫ్రీ ఫోన్ చేసి నవంబర్ 24,25 తేదీలలో రాయచోటిలో ఘనంగా నిర్వహించబోతున్న కలామ్స్ విజన్-2023 సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పోను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాం పురుషోత్తం , ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ రూపొందించిన కలామ్స్ విజన్ సైంటిఫికల్ ఎక్స్పో నూతన కరపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఆవిష్కరించారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనల పెంపొందించడానికి సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా హై స్కూల్ స్థాయి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రైవేట్, కార్పొరేట్ గవర్నమెంట్, విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ ప్రాజెక్టులను ప్రదర్శించవచ్చు అన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు 6281453550, 9391932752 నంబర్లకు సంప్రదించవచ్చు అన్నారు. ప్రాజెక్ట్ రూపొందించిన ప్రతి విద్యార్థికి ప్రశంస పత్రం మరియు జ్ఞాపకా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రతి ఒక్క పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వినయ్ కుమార్ కోరారు.

కాలుష్య రహిత దీపావళిని జరుపుకుందాం

-డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

విశాలాంధ్ర-పీలేరు: పర్యావరణానికి హాని కలగకుండా వెలుగు పండగ కాలుష్య రహిత దీపావళి జరుపుకోవడం ఎంతైనా అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ విద్యార్థులకీ పిలుపునిచ్చారు. శుక్రవారం జడ్పీ హై స్కూల్ కోటపల్లి విద్యార్థులకు లికాలుష్య రహిత దీపావళి - ఆవశ్యకతలి అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రసాయనలతో కూడిన బాణసంచా లాంటివి కాకుండా,ప్రియమైన వారితో వెలుగుపండగ దీపాలు వెలిగించి,స్వీట్లు పంచుకోవడం,బహుమతులు ఇచుకోవడాలు చేస్తే మానవాళికి అటు ప్రకృతికి మేలుచేసిన వారమవుతామని, పెద్ద శబ్దాలొచ్చే బాంబులు పేల్చడంవల్ల బాలింతలు, గర్భిణిలకు, నవజాత శిశువులకు, వృద్దులకు, గుండెజబ్బు గలవారికి ఆస్తమా వ్యాది .గ్రస్తులకు ఒకింత ప్రతికూల ప్రభావం వీరి ఆరోగ్య పై చూపే ప్రమాదం ఉందని,వీరికి కాస్త దూరంగా టపాసుల సంబరాలు చేసుకోవడం మంచిదని, తల్లిదండ్రికి దగ్గర్లో,కాటన్ వదులు దుస్తులు ధరించి,కళ్ళకు అద్దాలు,మాస్క్ ధరించే జాగ్రత్తలు పాటించాలని, అజాగ్రత్తతో కాలిన గాయలైనచో నిర్లక్ష్యము వహించకుండా దగ్గర్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్సలు పొందాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు శివశంకర్ మరియు ఉపాధ్యాయ బృందం హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య శ్రీనివాసులు ఏఎన్ఎం భార్గవి ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలం, టౌన్ బస్టాండ్ దగ్గర గల పచ్చిమిరపకాయల షేక్. రెడ్డి భాష ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి, అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకొన్న రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాదనరెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

గోడ పత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ఈనెల 19న మదనపల్లెలో నిర్వహించు మాల మహానాడు 25వ వార్షికోత్సవ మహాసభ గోడపత్రికలను జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు శివయ్య, రాష్ట్ర నాయకులు వీరభద్ర తదితరులు గోడ పత్రికలను

ఆవిష్కరించడం జరిగింది .మాల మహానాడు ఏర్పాటుచేసి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో నిర్వహించి మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సుధాకర్, శ్రీనివాసులు,నాగన్న దిలీప్ కుమార్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

సారాయి స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: డివిజనల్ టాస్క్ ఫోర్స్, మదనపల్లి సిబ్బంది మరియు ఇంటెలిజెన్స్ టీమ్ రాయచోటి సిబ్బంది తో కలసి పీలేరు మండలం తలపుల వద్ద గల జంగంపల్లి గ్రామము చుట్టు ప్రక్కల ఉన్న అడవి ప్రాంతం లో దాడులు చేయగా 60 లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని 200 లీటర్ల బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం అయినదని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ ఈబి. ఎస్.ఐ.లక్ష్మి నరసయ్య, డీటీఫ్ మదనపల్లి టీమ్ ఎస్ఐ.వై . బాబు మరియు ఇంటెలిజెన్స్ టీమ్ రాయచోటి వారి వారి సిబ్బంది పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే

రామిరెడ్డి వారి ఇంట పెళ్లిసందడి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామానికి చెందిన రామిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, నాగలక్ష్మీ దంపతుల కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుక శనివారం ఇక్కడి ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, కార్మిక నాయకులు ఎం.వి.రమణారెడ్డి హాజరై దంపతులు కాబోతున్న జ్యోత్స్నాదేవి, నిఖిలేశ్వర్‌రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ప్రసాద్‌రెడ్డి తొలినుండి రాజకీయంగా మాజీ మంత్రి డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి వెంట నడిచిన నేపథ్యం ఉంది. స్థానికంగా సుపరిచితుడు కావడంతో నిశ్చితార్థ వేడుకకు వ్యాపార, రాజకీయ, ఉద్యోగ వర్గాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజర య్యారు. మైసూరా సోదరుడు, కార్మిక నేత ఎం.వి.రమణారెడ్డి ఇక్కడ కొద్దిసేపు గడిపి కార్యక్రమానికి హాజరైన వారితో ముచ్చటించడం కనిపించింది. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కూడా పేరుపేరున ప్రతి ఒక్కరినీ పలుకరించడంతో పాటు వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసా య రంగంపై చర్చించడం కనిపించింది. ఆహుతులకు ప్రసాద్‌రెడ్డి రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

కిక్కిరిసిన గండిక్షేత్రం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయ పేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలో వెలిసిన గండిక్షేత్రం శనివారం భక్తులతో కిక్కిరిసింది. రెండో శనివారం సెలవు దినం కావడంతో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో విచ్చేసి వీరాంజనేయస్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది అన్ని చర్యలు చేపట్టారు. ఆపదల నుంచి గట్టెక్కించాలని, కరోనా వంటి విపత్కర పరిస్థితులను దరిదాపునకు రాకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర- కొండాపురం: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పి.అనంతపురం గ్రామానికి చెందిన సుమారు 20కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు భారీ జనసందోహం నడుమ డప్పు వాయిద్యాలతో బాణాసంచా పేల్చుతూ కోలాహలంగా ఊరేగింపుతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటరామచంద్రారెడ్డి, హరిమోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, రాజ గోపాల్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, హనుమంతరెడ్డి, రాజారెడ్డి, కిశోర్, సురేంద్రరెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి తదితరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2024ఎన్నికల్లో భూపేష్‌రెడ్డి విజయానికి కృషి చేసి గెలిపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గండ్లూరు నాగేశ్వరరెడ్డి, కడప పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అరుణ్‌కుమార్‌రెడ్డి, నియోజికవర్గ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు పద్మజ, నియోజికవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్‌రెడ్డి, కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు కష్టాలు పట్టని సీఎం

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీఎం జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల కిందట కడప పులివెందుల పలుచోట్ల పర్యటించారు. అభివృద్ధి గురించి మాట్లాడక పెళ్లిళ్ళు, దేవాలయాలు దర్శించి ప్రారంభం చేసి తాగేదానికి నీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుంటే పంటలకు ఇన్సూరెన్స్ ఇస్తాము పంటలే లేకుంటే ఆ మాట అనడం అది కాదు సీఎం నాలుగున్నర సంవత్సర ము పాలనలో ఎటువంటి అభివృద్ధి లేదు, గతంలో సీఎం పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దానిపై ఏ అభివృద్ధి లేదు. గతంలో మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డిస్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఈ సీఎం రెండు మార్లు ఓపెనింగ్ చేశారు. దానిపై ఎటువంటి ఎదుగుబొదుగు లేదు. అసలు పులివెందుల నియోజకవర్గంలోని నీటి కోసం ఏ అభివృద్ధి పనులు చేయలేదు అది పోగా గతంలో కడప బెంగళూరు రైల్వే మార్గం చేపట్టగా జగన్ రెడ్డి నాన్న చేపట్టగా ఇప్పుడు ఈ జగన్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి రైలు మార్గం మాకొద్దని కేంద్రానికి లెటర్ పెట్టారు. మన హిందూపురం పర్యటనలో ఎక్కడ కరువు లేదని అనడము హాస్యాస్పదంగా ఉంది. అసలు కరువు అంటే తెలీదు పంటలంటే తెలీదు ఒకపక్క కరువు ఉంటే మీరు ఇన్సూరెన్స్ ఇస్తామంటారు. ఎప్పుడైనా మీరు కరువు గురించి సమీక్షించి కేంద్రానికి లెటర్ పంపారని అడుగుతు న్నాము. మీతో మాట్లాడదామని వేలమంది మీ దగ్గరికి వస్తే మాట్లాడకుండా వెనక్కి పంపిస్తారా ఇప్పటికైనా మీరు రైతుల రైతులను సమీక్షించి వారి సమస్యలను తెలుసుకొని కేంద్రానికి కరువు గురించి లెటర్ పంపాలని అడుగుతున్న అలా జరగని పక్షంలో మేమే ఈనెల 15, 16న మిత్రపక్షాల ఆధ్వర్యంలో కరువుపై సమీక్షించి సమగ్ర నివేదికను పంపించాల్సి ఉంటుంది. వైయస్ జగన్మోహన్ రెడ్డికి రైతుల గోడు పట్టలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు.

ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత: పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండ లంలోని గొర్ల వీడు పంచాయతీలోని టీసీ పల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ- భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ నియో జికవర్గ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలను అందచేశారు. ప్రజలు టీడీపీ బ్రహ్మరథం పడుతున్నారని, రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరు లతో మాట్లాడు తూ వైకాపా ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందుతున్నారని, పెరిగిన ధరలతో అల్లాడుతున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెడుతూ పబ్బం గడుపుతు న్నారని అన్నారు. వైసీపీకి ప్రజలే బుద్ధి చెబు తారని అన్నా రు. అదేవిధంగా బ్రహ్మంసాగర్ నుండి అక్రమంగా నీటిని తరలించడం ఈ ప్రాంతంలో నీరు లేక పోవడంతో ఇప్పటికే డెడ్ స్టోరేజ్‌కు వచ్చిందని, ఇక్కడి నుండి కడపకు, బద్వేల్ దగ్గర గోపవరం సెన్సురెన్స్ కంపెనీకి తరలించడం బాధాకరం అని అన్నారు. రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమానికి సిద్ధం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు మిల్లు శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ వివేకానందరెడ్డి, రామసుబ్బారెడ్డి, పూజశివయ్య యాదవ్, బాలబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఎస్‌వివి ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్‌లో రోజీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మౌలాన అబుల్‌కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా 33వ వార్డు ఉర్దూ ఎలిమెంట్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్ గాజుల శివజ్యోతి, కార్మికనేస్తం సంఘం అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్‌లు పాల్గొని పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వాటర్ బాటిల్స్, టిఫిన్ బాక్సుల ను అందించారు. ఈ కార్యక్రమంలో నీలాపు రం బాష, బాష, అచ్చుకట్ల హుస్సేన్‌సాహెబ్, జహీరుద్దీన్, రహిమాన్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే పేదరిక నిర్మూలన

విశాలాంధ్ర - కడప : ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమారసి శిక్షణలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, సూపర్వైజర్లు కు మరియు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు రెసిడెన్షి యల్ శిక్షణ కార్యక్రమం గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీ, కడప నందు శనివారము నాడు శిక్షణ ముగింపు కార్యక్ర మంకి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మరియు రాష్ట్ర పర్యవేక్షకురాలు శ్రీమతి కల్పనా ముఖ్య అతిథులుగా విచ్చేసి శిక్షణలో పాల్గొన్న జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ ను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. రాష్ట్ర పర్యవేక్షకురాలు శ్రీమతి కల్పన మాట్లాడుతూ మూడు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు అందరూ తప్పకుండా చదవడం, రాయడం,- మరియు చతుర్విధ ప్రక్రియలను చేయగలిగేలా చేయడం ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. కావున శిక్షణలో పాల్గొ న్న ప్రతి ఒక్కరూ కూడా ఈ శిక్షణ కార్యక్ర మంను సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ శిక్షణా కార్య క్రమానికి అకాడమిక్ మానిట రింగ్ అధికారి ధనలక్ష్మి, రామాంజనేయ రెడ్డి, విజయ లక్ష్మి, కే రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

టపాసుల విక్రయదారులు అప్రమత్తంగా ఉండాలి : డి.ఎస్.పి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొంది టపా సులు విక్రయాలు కొనసాగే చోట అప్రమత్తంగా ఉండా లని రాజంపేట డిఎస్పి వివిఎన్ కే చైతన్య ఆదేశించారు. రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని త్రిమూర్తి నగర్ సమీపంలో టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసిన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం టపాసుల దుకాణాలకు మధ్య మూడు మీటర్లు పైన దూరం ఉండా లేదా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధన మేరకే టపాసు ల షాపులు ఏర్పాటు చేసుకొని విక్రయించాలన్నారు. లైసె న్సులు ఉన్నవారు మాత్రమే షాపులు నిర్వహించాల న్నా రు. లైసెన్స్ లేకుండా షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేని ప్రదేశాల లో టపా సులు విక్రయించరా దన్నారు. సిఐ.టి మధు సూదన్ రెడ్డి, ఎస్ఐ-1 హసావత్ డాక్టర్ నాయక్, ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు, డీఎస్పీ వెంట ఉన్నారు.

రూ.15వేలు అందచేత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గోపవరం పంచాయ తీలోని రాజీ వ్ నగర్‌లో శ్రీ హజరత్ దస్తగిరి స్వామి(గ్యార్లు) పండుగ సందర్భంగ కమిటి సభ్యులు సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. రాజీవ్ నగర్ ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 3వ బహుమతిని ఈశ్వర్‌రెడ్డి నగర్‌కు చెందిన కేశవకు రాజుపాళెం మండల బీసీ సంఘం కార్యదర్శి మక్తుంగారి మహమ్మద్ అలీ(ఎంఎంఎస్) రూ.15వేలు అందించారు. ఈ కార్యక్రమంలో దర్గా యూత్ ప్రెసిడెంట్, శ్రీరామ్‌చిట్స్ మేనేజర్ బాబాఫక్రుద్దీన్ మరియు సుబహాన్, లతీఫ్, ఇమాం బాష, మహబుబ్ ఉసేన్, ఫ్రెండ్స్‌బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఫౌండర్ మహ మ్మద్ ఉమర్, కార్యదర్శి మహబుబ్ షరీఫ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-సిద్దవటం : స్థానిక సిద్దవ టం బ్రాహ్మణ వీధి నందు గల శ్రీ సాయి హై స్కూల్ లో నాబార్డ్ వారి ఆధ్వర్యంలో డ్రాయింగ్ ,వ్యాసరచన ,వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ వెంకటసుబ్బయ్య, జిల్లా నాబార్డ్ ప్రతినిధి ఓబుల్ దాస్ , హెడ్మాస్టర్ రేవతి దేవి పాల్గొన్నారు.